హైదరాబాద్ వార్త




-డొనేషన్లు, టర్మ్‌ఫీజులు
బ్యాగులు,
పుస్తకాల భారం
-ప్రైవేట్ కార్పొరేట్
పాఠశాలల్లో ఫీజుల మోత
-తల్లిదండ్రులకు
దడపుట్టిస్తున్న జూన్ మాసం

# వామ్మో...జూన్

హైదరాబాద్, జూన్ 6,ప్రభాతవార్త: జూన్ వచ్చిందంటేతల్లిదండ్రుల్లో దడ మొదలువుతుంది. నూతన విద్యాసంవత్సరానికి కొద్దిరోజులే గడవు ఉండటంతో అందుకు అనుగుణంగా పిల్లల తల్లిదండ్రులు చదువుకోసం ఇంటి బడ్జెట్‌ను తయారు చేస్తున్నారు. ఖర్చు భారంగా మారిన పిల్లల భవిష్యత్ కోసం వెచ్చించక తప్పదని భావించి ఖర్చులకు వెనుకాడటం లేదు. సామాన్య, మధ్య తరగతి వారు ప్రైవేట్ ఉద్యోగులు ఇందు కోసం కొన్నినెలల నుంచే తమ ఖర్చులను తగ్గించుకోవడంతోపాటు ఇతర పనుల కోసం డబ్బులను వెచ్చింకుండా వాయిదా వేసుకుంటున్నారు. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బుక్కులు, లంచ్‌భాక్సులు వంటి ఖర్చులకు అప్పుల కోసం పరిగెత్తే పరిస్థితులు నెలకొన్నాయి. జూన్12న పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు కొద్దికొద్దిగా చేరుకుంటున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యారునతల కోసం స్టేషనరీ దుకాణాల్లో పుస్తకాల అమ్మకాలు మొదలుపెట్టారు. ఒక్కోనోట్ బుక్కుపై రూ.10నుంచి 15వరకు పెరిగాయి. మరోవైపు స్కూల్ ఫీజుల మాట వింటుంటే తల్లిదండ్రుల భయపడిపోతున్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్‌కు వెళ్లే పిల్లలు ఉంటే బంగారం వంటి వస్తువులు తాకట్టు పెట్టుకోవడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు అడ్మిషన్లు, పుస్తకాలు అయిపోతాయంటూ ప్రైవేట్ పాఠశాలలు చేస్తున్న ప్రచారం అంతా ఇంతా కాదు. దీంతో జూన్ ఖర్చుల నుంచి ఎలా గట్టెక్కాలో తెలియని పరిస్థితి పేద కుటుంబాల్లో కనిపిస్తుంది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో వివిధ రకాల ఫీజుల పేరుతో వసూలు చేస్తూ తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారు.

### యూనిఫాం ..ఇతర ఖర్చులు

పాఠశాలలు తెరచుకోవడంతోనే ఫీజులు చెల్లిచడం ఒకభారమైతే ఇతర ఖర్చులు ఇబ్బందులకు గురి చేస్తాయి. పిల్లలను పాఠశాలలకు పంపించడానికి యూనిఫాం ఇతర సామాగ్రి కొనుగోలు కష్టంగా మారతుంది. పుస్తకాలు,డ్రెస్‌లు, షూ, సాధారణ దుస్తుల ఖర్చు, బస్సు ఫీజు ఇలా అనేక విషయాలుపై తల్లిదండ్రులు లెక్కలు వేసుకుంటున్నారు. కొన్ని పాఠశాలల్లో బయట నోట్ పుస్తకాలు ,పాఠ్యపుస్తకాలు కొనుగోలుకు ఒప్పుకోరు. పాఠ్యపుస్తకాలు, బ్యాడ్జీలు పాఠశాల్లోనే కొనుగోలు చేయడంతో కనీసం ఉద్దెర పొందే పరిస్థితి ఉండదు. యాజమాన్యాలు నిర్ణయించిన రేటుకు తీసుకోవడానికి కూడా పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు.

### ప్రతిఇంటికి అదనంగా 20 నుంచి 60వేల ఖర్చు

జూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుందటేనే ప్రతి ఇంటిలో ఎల్‌కేజీ నుంచి పదోతరగతి ,ఇంటర్మీడియట్ వరకు టర్మ్‌ఫీజులు, బస్‌రవాణాతోపాటు ఇతర ఖర్చులు కలిపితే 20వేల నుంచి 60వేల వరకు ఖర్చవుతుంది. కార్పొరేట్ పాఠశాలలు కుప్పలు తెప్పలుగా ఉంటంతో పిల్ల చదువుల కోసం మద్యతరగతి కుటుంబాలు వాటివైపే మొగ్గ చూపుతున్నారు. ఇంజనీరింగ్ చదవాలంటే కళాశాలల్లో ఫీజుల రియంబర్స్‌మెంట్ మినహాయించి కళాశాలల్లో ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హాస్టల్ ఫీజుల అదనపు భారం ఉంటాయి. ప్రైవేట్ పాఠశాలల్లో స్కూల్ ఫీజులు వేలల్లో ఉన్నాయి. దీనికి తోడు ఈవెంట్స్ పేరుతో అదనపు వసూళ్లు కూడా చేస్తుంటారు. పుస్తకాలతోపాటు బ్యాగులు ,టిఫిన్‌బాక్కుల రేట్లు మండిపోతున్నాయి.

# మీ పిల్లలకు కోసం అనుకుని యూనిఫాం కుట్టాలి

-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైనవి అందించాలి
-స్వయం సహాయ బృందాలతో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్,జూన్ 6,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంవత్సరం పాటు మన్నికగా ఉండేలా చూడాలని ..మీపిల్లలకు కుడుతున్నాం అనుకుని కుట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈమేరకు గురువారం రాంనగర్ మేడిబాయి బస్తీలోని మహ్మదీయ ,శ్రీలక్ష్మీ, శ్రీవినాయక, మల్లికార్జున సహాయక బృందాల బట్టలు కుట్టే కేంద్రాలను సందర్శించి యూనిఫామ్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా యూనిఫాం కుడుతున్న మహిళలతో మాట్లాడారు. మీకు ఎన్ని యూనఫాంలు ఇచ్చారు. రోజుకు ఎన్ని కుడుతున్నారు. ఇప్పటివరకు ఎన్నికుట్టారు ఎప్పుటివరకు పూర్తవుతాయని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మహిళల అర్థికాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిదని తెలిపారు. దస్తులు మన్నికగా కుడితే వచ్చే ఏడాది కూడా మీకే బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు.


యూనిఫాం పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి యుసిడి జాయింట్ కమిషనర్ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్‌రావు, సిబ్బంది మధు, ఉస్మాన్, మంజుల, స్వయం సహాయ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

-వివిధశాఖల అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఆదేశం


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్ తదితరులు

హైదరాబాద్,జూన్ 6,ప్రభాతవార్త: మై జిహెచ్ఎంసి యాప్, జిహెచ్ఎంసి వెబ్‌సైట్ డయల్ 100 కాల్ సెంటర్‌కు ఆన్‌లైన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు త్వరగతిన పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిహెచ్ఎంసి కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆన్‌లైన్‌లో వచ్చిన పిర్యాదులు పెండింగ్‌లో ఉన్నవాటిపై సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శాఖలవారీగా వచ్చిన గ్రీవెన్స్‌ను ప్రతి రోజు హెచ్‌వోడిలు సమీక్షించుకోవాలని సూచించారు. ఫిర్యాదు రాగానే సంబంధిత ఫిర్యాదుదారుడికి ఫోన్‌చేసి సమస్య తెలుసుకోవాలని ..పరిష్కరించిన తర్వాత వెంటనే కాల్‌చేసి చెప్పాలన్నారు. వివిధ విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులన్నీ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, ప్రజలు, ఫిర్యాదు దారులు ఫోన్ చేసినప్పుడు తప్పనిసరిగా రెస్పాండ్ కావాలన్నారు. ఈసమావేశంలో వివిధ విభాగాల హెచ్‌వోడీలు కె.శ్రీవాత్సవ, స్నేహ శబరీష్, ఈఎన్‌సి జియా ఉద్దీన్, సిఈ దేవానంద్, అడిషనల్ కమిషనర్లు రవికిరణ్, ఉపేందర్‌రెడ్డి, యాదగిరి రావు, సత్యనారాయణ, నళిని పద్మావతి , మంగతాయారు , సిసిపి రాజేంద్రప్రసాద్ నాయక్, ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ , ఛీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, ఛీఫ్ ఎంటామాలజీ డాక్టర్ రాంబాబు, ఓఎస్‌డి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో యాజమాన్యం అధికారిక దోపిడీ

-తప్పు మెట్రోది..జరిమానా ప్రయాణికులది

**హైదరాబాద్, జూన్ 06, ప్రభాతవార్త:** ఓవర్ స్టేయింగ్ పేరుతో ప్రయాణికుల నుంచి బలవంతంగా జరిమానాలు వసూలు చేసి, తప్పిదాన్ని కప్పి పుచ్చుకోవాలని చూసింది హైదరాబాద్ మెట్రో యాజమాన్యం. నిత్యం ప్రయాణికుల రద్దీ మూలంగా నడుస్తున్న మెట్రో వ్యవస్థ, అది మరిచి వారి నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసి ప్రయాణికులను చులకన చేసింది. విషయం అంతర్జాలంలో సంచలనమై, వరుస ఫిర్యాదులు నమోదవ్వడంతో మెట్రో యాజమాన్యం క్షమాపణలు చెప్పింది. కానీ ప్రయాణికుల జరిమానా తిరిగి ఇచ్చిన దాఖలాలు వెల్లడించేందుకు నిరాకరించింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనపై నెటిజన్లు మండి పడ్డారు. ఇది అధికారిక దోపిడీగా వారు అభివర్ణించారు. వివరాల్లోకి వెళ్తే, భారీ వర్షాలతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయమైన కారణంగా మెట్రో రైలు సేవలకు పలు మార్లు అంతరాయం ఏర్పడింది. దీంతో మియాపూర్, ఎల్బీ నగర్‌కు వెళ్ళే రైళ్ళ రాకపోకలు సాంకేతిక వైఫల్యాల వల్ల బుధవారం కొంత సేపు నిలిచిపోయాయి. తిరిగి కొన్ని నిమిషాల వ్యవధిలో మెట్రో రైళ్ళు పున: ప్రారంభం కాగా మియాపూర్ నుండి ఎల్బీనగర్ వరకూ వచ్చే రైలులో తమ గమ్య స్థానాలకు చేరుకున్న ప్రయాణికులకు వింత అనుభవం ఎదురైంది. సాంకేతిక వైఫల్యంతో నిలిచిపోయిన రైళ్ళు తిరిగి ప్రారంభమయ్యే సమయంలో రైలులో జనాలు ఎక్కువ సేపు ఉన్నారనే ఒక కారణం చూపించి అందరి దగ్గరా జరిమానా వసూలు చేశారు మెట్రో సిబ్బంది. ఒక్కొక్కరి నుంచి బలవంతంగా రూ.15 చొప్పున దండుకున్నారు. దాంతో ఆగ్రహానికి గురైన ఒక సామాన్యుడు తాను చెల్లించిన జరిమానా రసీదును అంతర్జాలంలో పోస్ట్ చేసి, టిక్కెట్టు కొనన ప్రయాణికులు మెట్రో రైలు మధ్యలో ఆగిపోతే అందులో ఉండకుండా ఎక్కడికి పోవాలంటూ ప్రశ్నించడంతో మెట్రో యాజమాన్యంపై నెటిజన్లు దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో మెట్రో యాజమాన్యం కంటి తుడుపుగా వ్యవహరిస్తూ క్షమాపణలు చెప్పింది. కానీ ఎంత మంది ప్రయాణికులకు తమ డబ్బులు తిరిగి చెల్లించారు అనే వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది. దాంతో చాలా మందికి మెట్రో తమ డబ్బు తిరిగి ఇవ్వనట్టు స్పష్టమవుతోంది.

## మహిళ హత్య కేసులో ముగ్గురికి రిమాండ్


ప్రభు శాంతి స్వాతి

సరూర్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త: ఓ మహిళ హత్య కేసులో నిందితులైన ఆమె వియ్యంకుడు, వియ్యపురాలు, కోడలిని మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. వివరాల్లోకి వెళ్తే.. అల్మాస్‌గూడ వినాయకహిల్స్‌లో నివాసం ఉంటున్న కొర్ర లలిత (50)ను ఆమె ఇంట్లోనే కుటుంబ వివాదాల కారణంగా జరిగిన గొడవలో ఆమె వియ్యంకుడైన మహేశ్వరం కెసి తాండాకు చెందిన జఠావత్ ప్రభు (46) తన భార్య శాంతి (39), కూతురు కొర్ర స్వాతి (22)ల సమక్షంలో సుత్తితో తలపై మోది హత్య చేశాడు. హత్య తరువాత అదే రోజు ప్రభు మీర్‌పేట్ పిఎస్‌లో లొంగిపోయాడు. అయితే హత్య కేసును నమోదు చేసిన మీర్‌పేట్ పోలీసులు కెసి తాండాకు వెళ్ళి అక్కడ ఉన్న తల్లి కూతురు శాంతి, స్వాతిలను అరెస్టు చేసి పిఎస్‌కు తరలించారు. ఈ మేరకు గురువారం ముగ్గురిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపారు.

## పర్నిచర్ కార్ఖానాలో అగ్నిప్రమాదం

-భారీగా ఆస్థినష్టం... ప్రజలు ఉరుకులుపరుగులు



బేగంబజార్,జూన్ 6ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు కార్ఖానాలో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన గురువారం సాయంత్రం హాబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు,స్థానిక ప్రజల కథనం ప్రకారం..సేవక్‌నగర్‌లోని పర్నిచర్ కార్ఖానాలో మంటలంటుకుని ఉవ్వెత్తున్న మంటలు చెలరెగాయి. దీంతో ఇండ్లలో ఉన్నవారు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. కార్ఖానాలో పర్నిచర్ తయారు చేసేందుకుగాను చెక్కలు,ప్లాస్టిక్,రెగ్జిన్ కావడంతో మంటలంటుకుని భారీఎత్తున్న మంటలు చెలరెగాయి. అసలే జననివాసాల మధ్య కార్ఖానఉండటం మూలంగా ఇండ్లలో ఉన్న వారు తమసామాన్లు,సిలిండర్లు బయటకు తీసుకుని వెళ్లడం కనిపించింది. సమాచారం తెలుసుకున్న పైరింజన్లు వచ్చి మంటలను ఆర్పివేశారు. సుమారు మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు పైరింజన్ల అధికారులు,సిబ్బంది తీవ్రంగా కష్టపడ్డారు. లక్షలాది రూపాయల ఆస్తినష్టం జరిగి ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. జననివాసాల మధ్య కార్ఖానా ఉండటం మూలంగా పైరింజన్ అక్కడి వెళ్లేందుకు ఇబ్బందులు తప్పలేదు. కార్ఖానాలను జననివాసాల మధ్యనుంచి తరలించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కేసును హాబీబ్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఈదురుగాలులతో భారీ వర్షం

- పలుచోట్ల ట్రాఫిక్ జామ్





హైదరాబాద్, జూన్ 6 ప్రభాతవార్త నగరంలో వర్షం దంచి కొట్టింది. గురువారం పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులు జలమయం కాగా, డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి.

నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, దుండిగల్, గండిమైసమ్మ, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట, ఎల్బీనగర్, నాగోల్, వనస్థలిపురం, మన్సూరాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బోయిన్ పల్లి, మారేడుపల్లి, బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో పాటు చిలకలగూడ, అల్వాల్, జవహర్‌నగర్, బోడుప్పల్, రామంతాపూర్, అంబర్‌పేట, కవాడిగూడ, ఫిలింనగర్, చిక్కడపల్లి, ముషీరాబాద్, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, ఖైరతాబాద్, పంజాగుట్ట, బోరబండ, యూసుఫ్‌గూడ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వాన జోరుగా కురిసింది. వనస్థలిపురంలో జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. చింతల్ కుంట వద్ద వర్షపు నీరు చేరి చెరువును తలపించింది. పనామా-ఎల్బీనగర్ మధ్య వాహనాలు స్తంభించిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షంతో రోడ్లపై వాహనదారులు అవస్థలు పడ్డారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈదురుగాలుల వల్ల ముందున్నది కనిపించక వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. రోడ్లపై నీరు నిల్వడంతో ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. దాదాపు గంటకు పైగా వర్షం కురవడంతో రహదారులు జలమయం కాగా డ్రైనేజీలు పొంగిపొర్లాయి. పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దాదాపు అన్ని మార్గాల్లోనూ ట్రాఫిక్ నిలిచిపో యింది.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వందలాది వాహనాలు ఆగిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షంతో విద్యుత్ సరఫరా బంద్ అయ్యింది. పలుచోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. ఈదురుగాలి తీవ్రతకు రోడ్లపై ఉన్న చిన్న చిన్న దుకాణాల పై ఉన్న కవర్లు ఎగిరిపోయాయి. మరోవైపు మూడు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. జిహెచ్ఎంసి సిబ్బంది చేరుకుని రహదారిపై పడిన చెట్లను తొలగించారు.వరదనీరు రోడ్లపై నిలవకుండా చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి అధికారులు కూడా సూచనలు జారీ చేశారు.

# నకిలీ ఉద్యోగాల పేరిట వల

-చదువుకున్న మోసగాళ్ళ వలలో నిరుద్యోగులు
-నకిలీ హాల్ టిక్కెట్లు, ఫేక్ పరీక్షలు, అబద్ధపు ఇంటర్వ్యూలు

హైదరాబాద్, జూన్ 06, ప్రభాతవార్త: నిరుద్యోగులను టార్గెట్ చేస్తూ వరుస నకిలీ ఉద్యోగ ప్రకటనలతో చెలరేగుతున్నారు మోసగాళ్ళు. నకిలీ కార్యాలయాలు తెరిచి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఏదీ వదలకుండా నకిలీ ప్రకటనలు, ఇంటర్వ్యూలు నిర్వహించి రిజిస్ట్రేషన్ ఫీజ్, సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో పలు దఫాలుగా డబ్బు దండుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం చేసే విషయంలో నకిలీ హాల్‌టిక్కెట్లు ఝూరీ చేసి, ఫేక్ పరీక్షలు నిర్వహించడానికి కూడా కూడా వీళ్ళు వెనుకాడట్లేదు. ప్రైవేటు ఉద్యోగాల కుంభకోణంలో బినామీ కంపెనీలను సృష్టించడం మాత్రమే కాకుండా, అందులో ఉద్యోగం వచ్చినట్లు నమ్మించడానికి నకిలీ కన్సల్టన్సీలు తెరుస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న చిన్నా చితకా కన్సల్టెన్సీల సాయంతో కూడా నిరుద్యోగుల బయోడేటాలను సేఖరిస్తున్నారు. తమకు ఉద్యోగం వచ్చిందని నమ్మిన బాధితులకు కొన్నాళ్ళ పాటు బినామీ కంపెనీ నుంచి జీతం వస్తుంది. అనంతరం అదును చూసుకుని మోసగాళ్ళు మాయమైపోతారు. ఇటువంటి ఘరానా మోసాలు మొన్నటికి మొన్న నగరంలో కొన్ని వారాల వ్యవధిలో చోటు చేసుకున్నాయి.

### మారు పేర్లతో నిరుద్యోగులకు టోకరా :

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రెడ్డి సూర్యప్రసాద్ ఊరఫ్ భరత్ వివిధ పేర్లతో మోసాలకు పాల్పడిన కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇటీవలె అతడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లోని నిరుద్యోగులను నిండా ముంచేశాడు. అందుకు గానూ ఒక బినామీ కంపెనీని సృష్టించుకుని ఎందరో నిరుద్యోగులకు ఎరగా మార్చాడు. అతడికి అందిన వివిధ బయోడేటాల ఆధారంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశాడు. ఇంటర్వ్యూ రౌండ్లన్నీ క్లియర్ చేసిన అభ్యర్థుల వద్ద డిపాజిట్ల పేరుతో కొంత మొత్తం చెల్లిస్తే నెలకు రూ.40వేల జీతంతో ఉద్యోగాలు వచ్చేటట్టు చేస్తానని మభ్యపెట్టాడు. తన బినామీ కంపెనీ ప్రొఫైల్‌నీ, జాబ్ ప్రొఫైల్‌నీ పూర్తిగా వివరించి అన్ని లాంఛనాలూ పాటిస్తూ అభ్యర్థుల్లో నమ్మకం కలిగించాడు. అనంతరం ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు వసూలు చేసి అపాయంట్‌మెంట్ ఆర్డర్లు అందజేశాడు. రెండు నెలల పాటు వారికి తన నకిలీ బినామీ కంపెనీ నుంచి జీతాలిచ్చిన మోసగాడు అదును చూసి బోర్డు తిప్పేశాడు.



గతంలో ఇదే విధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు 400మందికి పైగా నిరుద్యోగులు ఇతడి వలలో చిక్కుకుని మోసపోయారు.

### నకిలీ హాల్‌టికెట్లు, ఫేక్ పరీక్షలు :

ఇటీవలె నగరంలో ఓ ఘరానా మోసం వెలుగు చూసింది. ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలిప్పిస్తామంటూ కోట్లు కొల్లగొట్టాడో కేటు గాడు. వివరాల్లోకెళితే, నిజామాబాద్‌కు చెందిన కేతావత్ సంతోష్ కొంపల్లి జయభేరీ పార్క్‌లో ఉంటున్నాడు. ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలిప్పిస్తామంటూ ఇటీవలె అతడు పదుల సంఖ్యలో జనాన్ని మోసం చేసి దాదాపు రూ.3కోట్లు కొట్టేశాడు. ఇదే తరహాలో వరుస మోసాలు చేసుకుంటూ వచ్చాడు. తాజాగా పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మోసంలో ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాల పేరుతో పలువురిని ఆకర్షించి నకిలీ హాల్ టిక్కెట్లు సృష్టించి, ఫేక్ పరీక్షలు నిర్వహించాడు. ఎంపికైన వారికి నకిలీ అపాయంట్ మెంట్ లెటర్లు కూడా అందజేశాడు. అంతా నిజమేనని నమ్మిన వారి నుంచి రూ.6 లక్షల నుంచి రూ.12 లక్షల వరకూ వసూలు చేసేవాడు. అపాయంట్ మెంట్ లెటర్లు అందుకున్న వ్యక్తులలో కొందరు వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు చూపించగా అవి నకిలీవని తెలడంతో మోసం జరుగుతోందని ఆలస్యంగా గ్రహించారు. దాంతో నిందితుడు పరారవ్వగా బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గడచిన రెండేళ్ళలో అతడు దాదాపు 50కి పైగా అమాయకులను ఉద్యోగాల పేరుతో మభ్యపెట్టి సుమారు రూ.3 కోట్ల వరకూ డబ్బు కాజేసినట్టు తేలింది.

# 8వ తేది నుండి చేప ప్రసాదం పంపిణీ

-ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం...

గోషామహల్,జూన్ 6 ప్రభాతవార్త: ప్రతి యేటా మాదిరిగానే ఈయేడుకూడా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జూన్8,9 తేదిల్లో జరుగనున్న చేప ప్రసాదం పంపిణికి ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలందరూ(ఆస్తమారోగలు)తమ వంతు వచ్చే వరకు క్యూలైన్లలో వేచి ఉండి ప్రశాంతంగా ప్రసాదం స్వీకరించి సురక్షితంగా తిరిగి వెళ్లేందుకుగాను ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. పోలీసు రెవెన్యూ,అర్‌అండ్‌బి. వాటర్‌వర్ర్స్ మత్స్య, సమాచార,విద్యుత్,వైద్య,జిహెచ్ఎంసి,అగ్నిమాపక,జలమండలి తదితర శాఖల సమన్వయంతో రోగులకు ఎటువంటి ఇబ్బంది అసౌకర్యం కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ముఖ్యంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజ్ వేస్తూ తగు చర్యలు తీసుకునేందుకు ప్రజలకు తగు సూచనలు అందించేందుకు వీలుగా పోలీసు సమాచార, రెవెన్యూతదితర శాఖల అధికారులతో కూడిన కంట్రోల్ రూంను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఇందులో తెలుగు,హిందీ,ఉర్దూ తదితర భాషలో ప్రజలకు సూచనలు ఇచ్చేందుకు అనౌన్సర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు.ఇప్పటికే బ్యారికేడింగ్,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సూచికలు,మంచినీరు,షేడ్లు పారిశుద్యం వంటి ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు.రోగులకు అత్యవసర పరిస్థితుల్లో చికిత్సలు అందించడానికి వీలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఆరోగ్య శిభిరాలు, అంబులెన్స్,సర్వీసులు,కూడా సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.మత్స్యశాఖ ద్వారా చేపపిల్లలు సిద్ధంచేశారని,34టోకెన్ కౌంటర్లు,34 చేపపిల్లల కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో గలటాయిలైట్లు కాకుండా మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జలమండలి ద్వారా మంచినీటిట్యాంకర్లు త్రాగునీటి ప్యాకెట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు.సెంట్రల్ జోన్‌డిసిపి నేతృత్వంలో దాదాపుగా1000మంది పోలీసులు బందోబస్తు చేయనున్నట్లు చెప్పారు.70 సిసి కెమెరాలను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.హైదరాబాద్ ఆర్‌డిఓతో పాటు ఆయా మండల తహసిల్దార్లు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.కాగా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున్న ఆస్తమా,ఉబ్బసం రోగులు చేపప్రసాదం తీసుకునేందుకుగాను తరలివస్తున్నారు. వారికి ప్రత్యేక షేడ్లు ఏర్పాట్లు చేశారు.

## యువకుడి అనుమానాస్పద మృతి..

పేట్ బషీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త అనుమానస్పదంగా యువకుడు మృతి చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్, బాపు నగర్ శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉండే జాస్తి మణి (25) స్క్రాప్ బిజినెస్ చేస్తూ ఉంటాడు. గురువారం జాస్తి మణి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మణి సోదరుడు పాండురంగ బాబు ఇంటికి వచ్చేసరికి అపస్మారక స్థితిలో ఉన్న మణిని పరీక్షించగా చనిపోయాడని తెలుసుకుని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పక్కనే ఉన్న సూసైడ్ నోట్‌ను బట్టి చూడగా వ్యాపారంలో నష్టపోయి, సరైన ఉద్యోగం లేక మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసుల, బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బిజెపితోనే దేశానికి భద్రత : రాజా సదానంద్

**కుత్బుల్లాపూర్, జూన్ 6 ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి లోక్‌సభ పరిధిలోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసే ఈటెల రాజేందర్ గెలుపు రానున్నకాలంలో మరిన్ని విజయాలకు దోహదపడుతుందని చింతల్‌డివిజన్ నాయకులు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ప్రతినిధి కొట్టె రాజా సదానంద్ అన్నారు. చింతల్ డివిజన్ నుండి భారీ కార్యకర్తల సమూహంతో మల్కాజ్‌గిరి లోక్‌సభకు ఎన్నికైన ఈటెల రాజేందర్‌ను గురువారం తరలివెళ్లి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాయకులు గిరివర్ధన్‌రెడ్డి, చింతల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పత్తి సతీష్, రాంబాబులతోపాటు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వాయిదాకు గురవుతున్న సమస్యల పరిష్కారానికి లోక్‌సభ సభ్యులుగా ఎంపికైన ఈటెల రాజేందర్ నాయకత్వంలో కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికల నాటికి భారతీయ జనతాపార్టీ గ్రేటర్‌లో పాగావేయడం ఖాయమని అన్నారు.

## సేవా భావంతో అన్నదానం : ప్యారసాని శ్యామ్

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:** లాల్‌బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాళి దేవాలయంలో గత 2 సంవత్సరాల నుంచి ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో అన్నదానం చేస్తున్నామని, ఆ పుణ్య కార్యక్రమాన్ని నిర్వహించకూడదని దేవదాయ శాఖ అభ్యంతరం తెలుపడం సరైంది కాదని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీలు తెలిపారు. గురువారం లాల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అమ్మవారి సేవాకార్యక్రమంలో భాగంగా అన్నదానం, తీర్థప్రసాదం వంటి ప్రత్యేక పూజలు తరతరాల నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఓర్వలేక కొందరు తమ కార్యక్రమాలను అడ్డుకునేందుకు దేవదాయ శాఖకు ఫిర్యాదు చేస్తున్నందు వల్ల ఆలయ సమీపంలోని తమ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆలయం వద్ద గతంలో ఎన్నడు లేని ఈ నిబంధనలు ఇప్పుడు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుక్మయ్య, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

### బోయిన్‌పల్లిలో అన్నదాన కార్యక్రమం



బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:**

అమావాస్యను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డులోని బాపూజీ నగర్‌లోని శ్రీ దేవీ నల్లపోచమ్మ దేవాలయం, జయనగర్ చౌరస్తాలోని నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్టలోని కట్ట మైసమ్మ ఆలయాల వద్ద ఏర్పాటు చేససిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున అమ్మవారి దేవాలయాల వద్ద అన్నదానం, పలు కార్యక్రమాలు నిర్వహిస్తే పుణ్యం కలుగుతుందని, భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, రామారావు, శ్రీకాంత్, నర్సింహ్మ, జహింగీర్, నరేందర్ పాల్గొన్నారు.

## మీ ప్రోత్సాహంతోనే ఎమ్మెల్యే అయ్యా : శ్రీగణేష్



మాజీ మంత్రి గీతారెడ్డికి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:** రాజకీయాలలో తనను అన్నివిధాలా ప్రోత్సహించినందుకే కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యానని, మీ ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ మాజీ మంత్రి గీతా రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఘన విజయం సాధించినందుకు గురువారం మారేడ్‌పల్లిలోని మాజీ మంత్రి గీతా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, గౌతమ్, వెంకటేష్, సంతోష్, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 6, ప్రభాతవార్త**

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్‌లో రోడ్డు నెంబర్ 1, 4లో సీసీ రోడ్ల కొరకు గతంలో పదిహేను లక్షల రూపాయలు నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు పూర్తయిన అలాగే నిర్మాణ దశలో ఉన్న రెండు గల్లీలలోని సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీసీ రోడ్డు నిర్మించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేసి కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, అంజయ్య యాదవ్, బాలరాజు, కె.రమేష్, పోశెట్టిగౌడ్, రాజేందర్, పదయ్య, పోచయ్య, ఎల్.రాజు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి రాజేశ్వరరావుకు అభినందనల వెల్లువ..



వడ్డేపల్లిని కలిసిన సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 6, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి డివిజన్ సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో ఈటెల రాజేందర్ విజయం సాధించిన నేపథ్యంలో వడ్డేపల్లి రాజేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు శంకర్, కాశిరెడ్డి, ప్రదీప్, రమణారెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, హరి, ఫణి, జనార్ధన్, చంద్రప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# వరదనీటి నివారణపై ప్రత్యేక దృష్టి : జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనార్డ్ రోస్

**-మాదాపూర్ సర్కిల్‌లో వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లను పరిశీలించిన కమిషనర్**



మాదాపూర్‌లో వరదనీటి పరిస్థితులను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్ రోస్

**శేరిలింగంపల్లి, జూన్6 ప్రభాతవార్త**

వర్షాకాల నేపద్యంలో నగరంలో వరదనీటి నివారణపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టినట్టు జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్ రోస్ తెలిపారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మాదాపూర్ సర్కిల్ బాటా షోరూం, యశోద హస్పటల్, శిల్పారామం తదితర ప్రాంతాలలోని వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లను జోనల్ కమిషర్ స్నేహ శబరీష్‌తో కలిసి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్‌రోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్ రోస్ వరద నీరు నిలువకుండా శాశ్వత చర్యలు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. త్రిశూల్ గ్రాండ్ వద్ద సైడ్ రోడ్డు ప్రతిపాదనకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, బాటా షోరూం దగ్గర సైడ్ వెంట్స్ క్లియర్ డిసిల్టింగ్ చేయాలని, విక్రమ్ హస్పటల్ రోడ్డులో కొత్త బాక్స్ డ్రైన్‌ను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శిల్పారామం వద్ద వెంట్స్ పెంచాలని, శిల్పారామం పక్కన గల స్థలంలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ ఏర్పాటుకు, శిల్పారామానికి ఎదురుగా ఉన్న ల్యాండ్‌కు క్లియరెన్స్ ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్మయిల్‌లైన్ డెంటల్ బాక్స్ డ్రైయిన్ ప్రతిపాదనలను చేపట్టాలని, యశోద ఆసుపత్రి వరకు రహదారిని డిమార్కేషన్ చేయాలని, బస్టాప్‌ల తొలగింపు, నాలా, రోడ్డు పక్కన ఆక్రమణలను తొలగించటంపై దృష్టిసారించాలని సూచించారు. వరద నీటి ముంపు పరిస్థితులను పరిశీలించిన వారిలో కమిషనర్, జోనల్ కమిషనర్‌తో పాటు ఎస్ఈ శంకర్, డిప్యూటి కమిషనర్, జోనల్ అధికారుల బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన : కమిషనర్ దేవసేన



బడిబాట కార్యక్రమంలో భాగంగా నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ కమీషనర్ దేవసేన.

**బేగంపేట జూన్ 6,ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన చేస్తున్నామని విద్యాశాఖ కమీషనర్ దేవసేన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం, అర్హత ఉన్న ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన చేయిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కారక్రమంలో భాగంగా గురువారం రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్టలోని ప్రభుత్వ పాఠశాలలో ఆర్జేడీ విజయలక్ష్మి, డీఈఓ రోషిణి ఇతర అధికారులతో కల్సి ఆమె విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రైయివేటు పాఠశాలల్లో అర్హత కల్గిన ఉపాధ్యాయులు తక్కువగా ఉంటారని, ఫీజుల రూపంలో అనవసరంగా డబ్బును వృధా చేసుకోకుండా ప్రతి ఒక్కరూ తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె పిలుపు నిచ్చారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు. విద్యుత్, తదితర పనులను చేయించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. కొంత మంది తల్లి దండ్రులతో మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల నుంచి ఎందుకు ప్రభుత్వ పాఠశాలల్లోకి పిల్లలను తీసుకుని వచ్చారని ప్రశ్నించగా ప్రైయివేటు పాఠశాలల్లో ఫీజులు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో కంటే ఇప్పుడు విద్యాబోధన బాగుందని తల్లి దండ్రులు సమాధానం చెప్పారు. అలాగే కొంతమంది విద్యార్థులతో మాట్లాడి వారిని వివిధ ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. 1వ తరగతికి చెందిన హర్షిత అనే విద్యార్థిని 19వ టేబుల్ చెప్పడంతోఆమె ఆశ్చర్యం వ్యక్తం చేసి బోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శౌరిని అభినందించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఐవోఎస్ సుమన్, డిప్యూటీ ఈఓ శ్రీధర్, హైస్కూలు హెచ్ ఎం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 6, ప్రభాతవార్త**



బండి రమేష్‌కు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తున్న శ్రేణులు

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి డివిజన్‌లో సమస్యల మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేస్‌కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధంరాజుల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఇంచార్జీ బండి రమేష్ దృష్టికి గురువారం తీసుకుపోయారు. ప్రధానంగా కెపిహెచ్‌బి కాలనీకి ఎంతో ప్రతిష్టాత్మకమైన రమ్యగ్రౌండ్ ప్రహారీ కూడా పూర్తి దీనావస్థితిలో ఉందని, తక్షణమే దానికి మరమ్మతులు చేయకపోతే పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. అదేవిధంగా రమ్యగ్రౌండ్‌లోను బాత్రూంలో పూర్తిగా నిరుపయోగంగా ఉన్నాయని తక్షణమే వాటికి మరమ్మతులు చేయాలని కోరారు. కెపిహెచ్‌బి కాలనీలో 9వ ఫేస్ మెయిన్ రోడ్ మీద ఉన్న మున్సిపల్ పార్క్ గత దశాబ్ధ కాలంగా ఆదరణకు నోచుకోకుండా చెత్తతో నిండిపోయిందని వెంటనే మున్సిపల్ అధికారులు పార్క్‌ను తిరిగి ఉపయోగించే రీతిలో తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కెపిహెచ్‌బి కాలనీ 6వ ఫేస్, సర్దార్ పటేల్ నగర్‌లోని మోడల్ రైతు బజార్లను పూర్తిగా నిర్వీర్యం చేసి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేసి, దాని ద్వారా వచ్చే కిరాయిలను కొందరు ప్రైవేట్ వ్యక్తులకు ధారదత్తం చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని నాయకులు తెలిపారు. తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని సత్వర న్యాయం కోసం కృషి చేస్తానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామారావు, సురేష్, రాజేష్, సుబ్బు, వనజ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వైద్య పరీక్షలు



మంత్రి పొన్నం ప్రభాకర్‌తో నిమ్స్ వైద్య బృందం

**హైదరాబాద్, జూన్ 6,ప్రభాతవార్త:**

బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం నిమ్స్ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ విభాగం సీనియర్ వైద్యులు ప్రొఫెసర్ సాయి సతీస్, జనరల్ మెడిసిన్ వైద్యులు ప్రొఫెసర్ నావెల్ చంద్ర , పల్మనాలజీ సీనియర్ వైద్యులు పరంజ్యోతిల పర్యవేక్షణలోని వైద్యబృందం సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ పథకాల ద్వారా రోగులకు అందిస్తున్న సేవల గురించి డైరెక్టర్ బీరప్ప ,మెడికల్ సూపరిండెంట్ నిమ్మ సత్యనారాయణతో కలిసి వివరించారు. ఈసందర్భంగా పేదరోగులకు అందుతున్న సేవలపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

## అనుమానంతో భార్యపై కత్తితో దాడి

**శేరిలింగంపల్లి, జూన్6 ప్రభాతవార్త**

నగర శివార్లలో దారుణం చోటుచేసుకుంది. అనుమానం పెనుభూతమై తాళికట్టిన బార్యనే కడతేర్చేందుకు కత్తితో దాడిచేసిన కిరాతంగా హత్యచేయబోయాడు. కట్టుకున్న భర్తే కాలయముడై కత్తితో ఒక్కసారిగా దాడిచేయటంతో భార్య బిగ్గరగా కేకలు వేయటంతో భర్త పరారయ్యాడు. ఈ సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ పోలీస్‌స్టేషనర్ పరిధిలోని ఓల్డ్ యంఐజీ కాలనీలో నివాసముండే తులసీ (45) జగన్నాధంతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కాగా వీరిద్దురూ కొన్నేళ్లుగా విభేదాల కారణంగా దూరంగా ఉంటున్నారు. కాగా తులసీ ఎంఐజీలో స్థానికంగా ఒక కర్రీపాయింట్ నడుపూ పిల్లలతో కలిసి జీవనం సాగిస్తుంది. భర్త జగన్నాధం తరచూ తులసీ ఉన్న చోటకు వస్తూ గొడవపడుతుండేవాడు. కాగా జూన్ 5వ తేదిన తులసీ కర్రీ పాయింట్ వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో జగన్నాధం తన వెంటన తీసుకువచ్చిన కత్తితో ఒక్కసారిగా ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఆమె గొంతు, ఛాతీ, మోచేతులపై కత్తితో పొడిగి హత్యచేసేందుకు ప్రయత్నించాడు. దాడిచేసిన సమయంలో తులసి బిగ్గరగా కేకలు వేయటంతో జగన్నాధం అక్కడి నుంచి పరారయ్యాడు. అది గమనించిన స్థానికులు తులసిని చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా ఒంటరిగా పిల్లలతో ఉంటూ కర్రీపాయింట్ నడిపిస్తున్న తులసీపై అనుమానంతోనే దాడికి పాల్పడి హత్యాయత్నం చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాలను నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు డ్రైవర్‌పై కేసు నమోదు

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:**

సిగ్నల్స్ పాటించకుండా అతివేగంగా డ్రైవింగ్ చేయడంతో ఓ కారు మూడు పల్టీలు కొట్టిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం జూబ్లీ బస్టేషన్ సమీపంలోని సికింద్రాబాద్ క్లబ్ వద్ద ఉన్న సిగ్నల్స్ ఉన్నాయి. కుషాయిగూడకు చెందిన నరేశ్ అనే కారు డ్రైవర్ (కియా) కారును కార్ఖాన నుంచి జెబిఎస్ వైపు సిగ్నల్స్ లెక్క చేయకుండా వెళ్తున్నాడు. సికింద్రాబాద్ క్లబ్ నుంచి వస్తున్న అడ్వకేట్ సుశీల్ బయటకు వెళ్లేందుకు సిగ్నల్ ఇవ్వడంతో బయటకు వస్తుండగా కీయా కారుక ఢీ కొట్టింది. దీంతో ఆ కారు వేగం ఎక్కువగా ఉండడంతో ఆ కారు ఢివైడర్‌ను ఢీ కొట్టి మూడు సార్లు పల్టీలు కొడుతూ రోడ్డుపై రివర్స్‌లో పడింది. అందులో ఉన్న వారు గట్టిగా కేకలు వేయడంతో ప్రయాణికులు, ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకొని వారిని బయటకు తీశారు. అదృష్టవశాత్తూ కారులో ప్రయాణం చేస్తున్న వారు స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. సిగ్నల్స్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమరాలు ఢీ కొట్టిన కారు డ్రైవర్ అడ్వకేట్ సుశీల్ ఫిర్యాదు మేరకు కియా కారు డ్రైవర్ నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ తెలిపారు.

## సంగీత నృత్యసమ్మేళనాలతో సిద్ధేంద్ర వార్షికోత్సవాలు



సంగీత నృత్యసమ్మేళనంలో ఒక దృశ్యం

**నాంపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ అధ్యక్షురాలు డా. దేవసేన నిర్వహణలో జరిగిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ 42వ వార్షికోత్సవ వేడుకలకు గౌరవ అతిథులు విచ్చేసిన బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ, రాణి నల్లమోతు, శ్రీకాంత్‌రెడ్డి, డా. శ్యామ్యూల్‌రెడ్డి, నాట్యగురువు రేణుకా ప్రభాకర్, గాయకుడు బాలకామేశ్వరరావు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి సంస్థ, డా. దేవసేన గత 42 ఏళ్లుగా సాంస్కృతిక రంగానికి చేస్తున్న నిర్విరామ సేవలను కొనియాడారు. సభకుముందు జరిగిన సంగీత సాంస్కృతిక సమ్మేళనంలో సంస్థ శిష్యబృందంచే ఆధ్యాత్మిక కీర్తనలు తదితర పలుఅంశాలతో శాస్త్రీయ సంప్రదాయ నృత్యప్రదర్శనలు ఆహుతులైన అశేష ప్రజానీకాన్ని అలరించి ఆధ్యాత్మిక ఆనందలోకాల్లో విహరింపజేశాయి. చివరిగా అతిథుల చేతులమీదుగా ఆయా ప్రదర్శనల్లో నాట్యప్రదర్శనలు కావించిన కళాకారులను, గాయకుడు బాలకామేశ్వరరావును ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## జాతీయ భజరంగ్ సేనా అధ్యక్షుడికి ఘన సన్మానం

**అఫ్జల్‌గంజ్, జూన్6ప్రభాతవార్త:**

నగర పర్యటన నిమిత్తం వచ్చిన జాతీయ భజరంగ్‌సేనా అధ్యక్షులు భగేంద్ర వ్యాస్, ప్రధాన కార్యదర్శి అశోక్‌శర్మలకు తెలంగాణ భజరంగ్‌సేనా ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. భారీఎత్తున్నర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్ రావుగుప్త, ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, మహిళా అధ్యక్షురాలు రంజనీ శ్రీరామ మోజు, గుజరాతీమహిళా అధ్యక్షురాలు దీపాషా, ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, సునీల్‌అగర్వాల్, రామేశ్వర్‌మిశ్రా, రాజారాం, దయానంద్‌రెడ్డి పాల్గొన్నారు.

## సాహితీసేవా తత్పరులు డాక్టర్ వాసా ప్రభావతి

**-విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి.రమణాచారి**



ఆచార్య ముదిగొండ శివప్రసాద్, ప్రొఫెసర్ కోలవెన్ను మలయవాసినిలకు పురస్కారాలను ప్రదానం చేస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

సాహితీసేవా తత్పరులు డాక్టర్ వాసా ప్రభావతి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. గురువారం రాత్రి వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ వాసా ప్రభావతిశాస్త్రి జయంతి సందర్భంగా చారిత్రక నవలా చక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌కు 'డాక్టర్ వాసా ప్రభావతి జీవత సాఫల్య ప్రతిభా పురస్కారం' అదే విధంగా ప్రముఖ సాహితీవేత్త ప్రొఫెసర్ కోలవెన్ను మలయవాసినికి 'డాక్టర్ వాసా ప్రభావతి గురుదేవోభవ గురు పురస్కారం' ప్రదానం చేసే కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి పురస్కారాలను అందించి ప్రసంగించారు. మహిళల కోసం ప్రత్యేకంగా 'లేఖిని' మహిళా చైతన్య సాహితీ సంస్థ ద్వారా సాహితీ సేవ చేశారని, ఎందరో వర్ధమాన కవయిత్రులకు మార్గనిర్దేశనం చేశారన్నారు. అటువంటి రచయిత్రులను ప్రోత్సహిస్తూ ప్రతి ఏడాది 'మాతృదేవోభవ' పేరుతో పురస్కారాలను అందించే గొప్ప సంస్కారాన్ని ప్రారంభించారన్నారు. . కార్యక్రమంలో వనిత మహావిద్యాలయం పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి బండారం, ప్రముఖ రచయిత్రి శైలజ మిత్ర, పాలపిట్ట సంపాదకులు గుడిపాటి వెంకటేశ్వర్లు, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, ఫౌండేషఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ వాసా ప్రకాశ్, మీనాక్షి, నిర్వాహకులు మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వాసా ప్రభావతి స్మారక కవిత, కథల పోటీల విజేతలకు కూడా బహుమతులు అందించి గౌరవించారు. ఈ సందర్భంగా 'పాడనా తెలుగు పాట' పేరుతో గాయనీ గాయకులు చంద్రతేజ, లక్ష్మీపద్మజ, రాధారాణి నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని అలరించింది.

## యువతి అదృశ్యం..

**జీడిమెట్ల, జూన్ 6, ప్రభాతవార్త**

ఓ యువతి అదృశ్యమైన సంఘట సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలో నివాసం ఉండే ఎం.సత్యవతి, ఎం.రమణ దంపతుల కూతురు ఎం.పార్వతి (21) గత 5 రోజుల నుండి కనిపించడంలేదని, తల్లిదండ్రులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చుట్టు ప్రక్కల, సొంత ఊరిలో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో పార్వతి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పార్వతి ఆచూకి తెలిసిన వారు 8712663291, 9908076799 లేదా 100 కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. ఈ మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## శ్రీగణేష్‌ను సత్కరించిన వాసవి సేవా సమితి



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న వాసవి సేవా సమితి ప్రతినిధులు తేలుకుంట సతీష్ తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:**

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బారీ మెజార్టీతో విజయం సాధించినందుకు గురువారం 5వ వార్డు వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా ఎసత్కరించారు. అమావాస్యనుపురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త, కాంగ్రెస్ నేతలు రేపాల వెంకటేశ్వర్లు, సాయి, చందు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



హెచ్‌ఎఫ్‌నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద గుర్తింపు కార్డులు అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ హైమద్

**యూసుఫ్‌గూడ, జూన్ 06, ప్రభాతవార్త :**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ తగిన విధంగా కృషి చేయడం జరుగుతుందని సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ హైమద్ అన్నారు. గురువారం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఫ్ నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయంలో అమావాస్య సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఎఫ్‌నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏదైన ప్రమాదంలో ప్రమాదవశాత్తు ఎవరైన కార్మికులు మరణిస్తే వారికి ఎఫ్ఐఆర్ అయితే రూ.10లక్షలను ప్రభుత్వం తరపున అందజేయాలని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం తరపున ప్రమాదాలు జరిగినపుడు ఎలాంటి లబ్ది పొందడం లేదని వారికి కూడా పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో చైర్మన్ యాదగిరి, ఫారుక్, రాజుగౌడ్, బంగారి, రమేష్‌నాయక్, సింగారి శ్రీను, శివాజి, రాము, కదీర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలే మళ్లీ గెలిపించాయి



లోక్‌సభ అభ్యర్థిగా గెలుపొందిన ఈటెల రాజేందర్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న కాంటెస్టెడ్ కార్పోరేటర్ పులిగోళ్ళ శ్రీలక్ష్మీయాదవ్.

**యూసుఫ్‌గూడ, జూన్ 06, ప్రభాతవార్త :**

దేశ ప్రజల కోసం దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే మూడవ సారి బీజేపి పార్టీకి అధికారంలోకి రావడానికి దోహదపడిందని మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన ఈటెల రాజేందర్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఈటెల రాజేందర్‌ను అల్లాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ పులిగోళ్ళ శ్రీలక్ష్మీ యాదవ్‌తో పాటు మేడ్చల్ జిల్లా డివిజన్ సెక్రటరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. తన గెలుపుకు ఎంతో సహాయ సహకారాలు అందించినందుకు బీజేపి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మోహన్‌గౌడ్, కృష్ణశర్మ, రామకృష్ణ, శివయాదవ్, భాస్కర్, పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థల్లో ఎస్సి,ఎస్టి బిసిలకు అన్యాయం

**-పీపుల్ సునామీ పార్టీ అధ్యక్షులు సిహెచ్.భూపాల్‌గౌడ్**




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న భూపాల్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 6,ప్రభాతావార్త:**

న్యాయవ్యవస్థల్లో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆల్‌ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ అధ్యక్షులు సిహెచ్.భూపాల్‌గౌడ్ విమర్శించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత, బహుజనులకు సంబంధిచిన చాలా విషయాల్లో కోర్టులు తీర్పులు ఇస్తాన్నా ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అయినప్పటికా ఆయా కోర్టులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ,బిసిలకు న్యాయస్థానాలను అశ్రయిస్తే వారి కేసులును జ్యాపం చేయడం వంటివి జరుగుతున్నాయని కావున అందరికీ న్యాయం జరిగేలా న్యాయవ్యవస్థలో సమూలమైన మార్పులు చేయాలని భూపాల్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## మహాకాళీ ఆలయంలో రుద్రహోమం...



అమావాస్య సందర్భంగా మహాకాళీ అమ్మ వారి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం.

**బేగంపేట జూన్ 6,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేసారు. ప్రతి అమావాస్యకు అమ్మవారి ఆలయంలో హోమం నిర్వహిస్తుంటారు. ఈ హోమం కార్యక్రమాన్ని కన్నులారా వీక్షించి తరించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు.

## రికాబ్‌గంజ్‌లో అన్నదానం

**చార్మినార్, జూన్ 6 ప్రభాతవార్త :** పాతబస్తీ రికాబ్‌గంజ్‌లో అమావాస్య సందర్భంగా గురువారం కుంభమేళ అగ్రవాల్ బంధు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంభమేళ అగ్రవాల్ బంధు అధ్యక్షులు పంకజ్ కుమార్ అగర్వాల్, వ్యాపారులు రాజ్‌కుమార్ భట్టడ్, పవన్ భట్టడ్, సునీల్, బాలాజీ, శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ చేయాలి : కమిషనర్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, జూన్ 6 ప్రభాతవార్త :**

ప్రతీ ఇంటి నుంచి తప్పకుండా చెత్త సేకరణ చేయాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాలలో పారిశుద్య సిబ్బంది పనితీరును, ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ ఆటోలు ప్రతీ ఇంటి ముందు విధిగా నిలుపాలని, ఇంటి యజమానులు చెత్త తీసుకు వచ్చి వేసేంత వరకు నిలువాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్లల్లో వెలువడే చెత్తను రోడ్లపై వేయవద్దని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని తెలిపారు. ఇళ్లలోనే తడి,పొడి చెత్తలను వేరు చేసి వేయాలన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతుందని, ఇళ్ల ముందు, ఇంటిలోపల చెత్త నిలువ ఉండకుండా జాగ్రత్త వహించాలని, చెత్త, మురుగు నీరు నిలువ ఉంటే అంటు వ్యాధులను పెంచే వైరస్‌లు, బ్యాక్టీరియాలు వృద్ధి చెందుతాయని కమీషనర్ హెచ్చరించారు. ప్రజలంతా పారిశుద్య సిబ్బందికి సహకారం అందించి, స్వచ్ఛ మున్సిపల్‌గా మార్చడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠ్యాంశాలపై సమగ్ర అవగాహన పెంచుకోవాలి

**-తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్**



'సాకార్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

విద్యార్థినీ విద్యార్థులు పోటీతత్వాన్ని పెంచుకోవడంతో పాటు పాఠ్యాంశాలపై సమగ్ర అవగాహన ఏర్పరుచుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఈ విధంగా నైపుణ్యత పెంచుకోవడం వల్ల, జ్ఞానాన్ని పొందడంతో పాటు మెళకువలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. గురువారం అశోక్‌నగర్‌లో అమిగోస్ ఐఏఎస్ అకాడమి రూపొందించిన 'సాకార్' పుస్తకాన్ని ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. అకాడమి అధినేత రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడారు. పోటీ పరీక్షలకు అవసరమైన పద్ధతులను, మెళకువలను సాకార్ కార్యక్రమంలో పొందుపర్చడం అభినందనీయమన్నారు. ఈ ప్రొగ్రామ్ ద్వారా డిగ్రీ చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఏదైతే ఐఎఎస్ అవ్వాలనే కళ సాకారం చేసుకోవడానికి అవసరమైన పునాది దోహద పడుతుందన్నారు. డిగ్రీ చదివే వారికి 'సాకార్' పుస్తకం కరదీపికగా నిలుస్తుందన్నారు.

## రాష్ట్రంలో బిజెపి బలమైన పార్టీగా ఎదగబోతోంది

**-బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప**

**చిక్కడపల్లి జూన్ 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన లోకసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులుగా చేవేళ్ళ, మహబూబ్‌నగర్ స్థానాల నుంచి పోటీ చేసిన అఖండ విజయం సాధించిన కొండా విశ్వేశ్వరరెడ్డి, డికె.అరుణలకు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సంఘసేవకులు, సేవారత్న అవార్డు గ్రహీత వెన్న ఈశ్వరప్ప అభినందనలు తెలిపారు. మంచి మెజారిటీతో బిజెపికి పట్టంకట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. లోకసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపికి మంచి మెజారిటీ ఇచ్చి తిరిగి కమలానికి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా బిజెపికి అండ`గా నిలిచి ఓట్లు వేశారని, వారికి తామంతా రుణపడి ఉంటామన్నారు. దేశంలో తిరిగి ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం, కేంద్ర మంత్రిగా జి.కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ స్థానం నుంచి తిరిగి మరోసారి విజయాన్ని సాధించడం గర్వంగా ఉందన్నారు. ఊహించనిదానికంటే భారీ విజయాన్ని సాధించామన్నారు.

## హెబ్రోన్ చర్చ్‌కు గుర్తింపు తెచ్చిన ఘనత భక్తసింగ్‌కే దక్కుతుంది

**-హెబ్రోన్ చర్చ్ సొసైటీ చైర్మన్ జోసెఫ్ కురియన్**



కార్యక్రమంలో పాల్గొన్న హెబ్రోన్ చర్చ్ సొసైటీ చైర్మన్ జోసెఫ్ పి.కురియన్

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు ఎంతో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమైన హెబ్రోన్ చర్చ్ ప్రతిష్టను పెంచిన గొప్ప దైవసేవకులు భక్తసింగ్ అని వక్తలు కీర్తించారు. గురువారం గోల్కొండ చౌరస్తాలో క్రైస్తవులకు ఆధ్యాత్మిక కేంద్రమైన హెబ్రోన్ చర్చ్‌లో గురువారం సొసైటీ వ్యవస్థాపకులు భక్తసింగ్ 122వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఇదే కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, దైవసేవకులు జోసెఫ్ పి.కురియన్ జన్మదినోత్సవ వేడుకులను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధికార ప్రతినిధి ఆర్.వీరాచారి మాట్లాడుతూ భక్తసింగ్ హెబ్రోన్ చర్చ్‌ను స్థాపించారని, ఆయన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను నేటికి కొనసాగిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్రం నలమూలల నుంచి పెద్దసంఖ్యలో పాస్టర్లు, దైవసేవకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి బస్తీ పెద్దలు సహకరించాలి : మదన్ మోహన్ రెడ్డి



రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన అమ్మ ఆదర్శ పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ ఐఎస్ మదన్ మోహన్ రెడ్డి

**కంటోన్మెంట్,జూన్ 6 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి బస్తీ పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారాలు అందించాలని మారేడ్‌పల్లి డిప్యూటీ ఐఎస్ మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మారేడ్‌పల్లి రైల్ అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు, బస్తీ పెద్దలు సహాయ సహకారాలు అందించాలన్నారు. అంబేద్కర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్, కరెంట్, త్రాగునీరు, పెయింటింగ్‌ల ఏర్పాటుకు రూ.15 లక్షలు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు చిన్న వీరయ్య, ఎం.చందర్, ఎస్.రాము, రౌతు లక్ష్మి, తాడూరి అంజయ్య, పూజారి జగన్నాథం, కోటయ్య, ప్రవీణ్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు జూనియర్ కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారించాలి



కార్యదర్శి శృతిఓజాకు వినతి పత్రాన్ని అందజేసిన టిఎల్‌ఎఫ్ నాయకులు

**సైఫాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:**

ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలతో పాటు గత మార్చిలో మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టిఎల్‌ఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫోరం ప్రతినిధులు ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ కార్యదర్శి శృతి ఓజాను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.మురళిమనోహర్, డా.యూ.సిద్దేశ్వర్, సమన్వయకర్త పి.నాగయ్య, యాదయ్య మాట్లాడుతూ వివిధ జిల్లాల్లో కొంత మంది అధ్యాపకులకు రెమూనరేషన్ రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. సీనియర్ అధ్యాపకులు ప్రైవేటు కళాశాలల్లో పనిచేస్తున్నారనే నేపంతో చీఫ్ ఎగ్జామినర్‌గా అవకాశం కల్పించకపోవడం అన్యాయమని, కొన్ని మూల్యాంకన కేంద్రాలలో కొంత మంది అధికారులు అధ్యాపకులచే 30 పేపర్లకు బదులు ఎక్కువగా పేపర్లు దిద్దించడంతో పొరపాట్లుకు కారణమవుతూ అధ్యాపకులను బలిచేస్తున్నారని, అలాంటి అధికారులపైన చర్యలు తీసుకుని అధ్యాపకులకు న్యాయం చేయాలని, పాఠాలు బోధించని అధ్యాపకులను మూల్యాంకానికి పంపిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సీనియారిటి ప్రకారం అన్ని బాధ్యతలలో ప్రైవేటు అధ్యాపకులకు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన కార్యదర్శి తక్షణమే గతంలో జరిగిన మూల్యాంకన రెమ్యూనరేషన్ వారి అకౌంట్లలో వేయాలని అధికారులను ఆదేశించారని వారు తెలిపారు.

## ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించడంపై విచారణ జరపాలి

**నార్సింగి, జూన్ 6 ప్రభాతవార్త :**

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట గ్రామంలో ఎలాంటి నిర్మాణాలు లేకుండానే ఇంటి నెంబర్లు కేటాయించడంపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు బోగాల శ్రీకాంత్, దుడ్డు ఆకాశ్‌లు కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్, ఆకాశ్‌లు మాట్లాడుతూ నిరుపేదలు ఇళ్లు నిర్మించుకొని ఇంటి నెంబర్లు ఇవ్వాలంటే సవాలక్ష నిబంధనలు పెట్టే మున్సిపల్ అధికారులు బడా బాబుల నుంచి డబ్బులు తీసుకొని ఇష్టానుసారంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఒక్క గండిపేటలోనే 12.ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించినట్లు మా దృష్టికి వచ్చిందని, ఇలా ఇంకెన్ని ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించారో సమగ్రమైన విచారణ చేయాలని, ఈ నెంబర్లు ఇచ్చిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. డబ్బులిస్తే నిబంధనలు తుంగలో తొక్కి, ఖాళీ స్థలాలకు ఎలా ఇంటి నెంబర్లు కేటాయిస్తారని ప్రశ్నించారు. వెంటనే మున్సిపల్ నుంచి ఈ విషయంపై విచారణ చేయించాలని, లేదంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని శ్రీకాంత్, ఆకాశ్‌లు స్పష్టం చేశారు. వీరి వినతిపత్రంను అందుకున్న కమీషనర్ ఈ విషయంపై వెంటనే విచారణ చేయిస్తానని హామీనిచ్చినట్లు తెలిసింది.



గండిపేటలో ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించడంపై విచారణ చేయాలని కోరుతూ నార్సింగి కమీషనర్‌కి వినతిపత్రం ఇస్తున్న స్థానికులు శ్రీకాంత్, ఆకాశ్‌లు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని మేనేజర్‌కు వినతి



బండ్లగూడ కార్పోరేషన్ 20.వ,డివిజన్ పరిధిలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జలమండలి మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పోరేటర్ బుర్ర సాగర్‌గౌడ్.

**నార్సింగి, జూన్ 6 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ 20.వ,డివజన్ పరిధిలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కార్పోరేటర్ బుర్ర సాగర్‌గౌడ్ గురువారం జల మండలి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ గత ఫిబ్రవరి నెల నుంచి మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, కనీసం రెండు రోజులకు ఒకసారైనా మంచినీటిని సరఫరా చేయాలని అనేక మార్లు జల మండలి అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నాలుగు నెలలు(వేసవి కాలం) పూర్తవుతున్నా జల మండలి అధికారులలో కదలిక రావడం లేదని సాగర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు సవ్యంగా ఆస్థి పన్నులు, మంచినీటి పన్నులు చెల్లిస్తున్నా వారికి సరిపడా మంచినీటిని సరఫరా చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. జల మండలి అధికారులు సామాన్యులకు ఓ విధంగా, విల్లాల్లో ఉండే వారికి మరో విధంగా మంచినీటిని సరఫరా చేస్తున్నారని విమర్శించారు. విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలకు రోజు విడిచి రోజూ మంచినీటిని సరఫరా చేస్తూ, సామాన్య ప్రజలకు వారానికి ఒకసారే వదులుతూ ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదన్నారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నుల నుంచి జీతాలు పొందుతున్న అధికారగణం కొంతైనా ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలని హితవు పలికారు. వేసవి పూర్తయ్యి వర్షాలు ప్రారంభమవుతున్నా జల మండలి అధికారులు తమ పంథాను మార్చుకోవడం లేదని, 20.వ,డివిజన్‌లో నీటి సరఫరాను పెంచడం లేదని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి క్వాంటిటీని పెంచుతూ, రెండు రోజులకు ఒకసారైనా సరఫరా చేయాలని లేదంటే బాధిత ప్రజలను తీసుకు వచ్చి జల మండలి కార్యాలయం ముందు ధర్నా చస్తామని కార్పోరేటర్ సాగర్‌గౌడ్ హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఇస్లావత్ వెంన్న



ఓ. యూలో బండరాళ్లపై ఆర్ట్స్ గీస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహణ కల్పిస్తున్న ఇస్లావత్ వెంకన్న

**తార్నాక, జూన్ 6 ప్రభాతవార్త:** వందసంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీలో వంద బండరాళ్లు, చెట్లు, వివిధ రకాల జంతులు, ప్రకృతి పై ఆర్ట్(బొమ్మలు) గీస్తూ పర్యావరణ పరిక్షణపై ప్రజలకు అవగాహణ కల్పిస్తున్నారు ఓ.యూ లైబ్రరీ బుక్ కీపర్ ఇస్లావత్ వెంకన్న. ప్రజలు ఎక్కువగా తిరుగుతున్న ప్రాంతాలను ఎంచుకున్న ఇస్లావత్ వెంకన్న ఇప్పటికే పలు చోట్ల ప్రర్యావరణాన్ని పరిరక్షించాలనే మంచి నినాదంతో బండరాళ్లపై రాళ్ల ఆకారాన్ని బట్టి మూగజీవుల బొమ్మలు వేస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు. పర్యావరణాన్ని కాపాడుకోక పోతే అన్ని జీవరాసులు అంతరించిపోతాయని మూగజీవులను రక్షించుకుందామని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆయన మెసేజ్ ఇస్తున్నారు. మరో వైపు ఓ.యూలో ప్రపంచపర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న నిర్వహించి ప్రకృతిని, మూగజీవాలను ప్రేమించాలని ప్రజలకు అవగాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రొ.కాసీం, ప్రొ. సూర్యదనంజయ్, శ్రీనునాయక్, అనిషీ నాయక్, లాలూ ప్రసాద్, పిహెచ్‌డీ స్కాలర్ బాలసుబ్రమణ్యం, సైదులు, రవి తేజ, రమేష్, ధర్మ, భా స్కర్, సుధాకర్, ఈశ్వర్ నాయక్, వైష్ణవి, కోటి తధితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొ.కాసీం ఇస్లావత్ వెంకన్నను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## మెడికల్ ఉద్యోగులకు 4 డిఎలను తక్షణమే చెల్లించాలి : వేణుకుమార్



**సైఫాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మెడికల్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను చెల్లించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.వేణుకుమార్ డిమాండ్ చేశారు. గురువారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వీరేశ్‌బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, ఇందుకు ప్రభుత్వం తగు ఆదేశాలను జారీ చేయాలని వేణుకుమార్ కోరారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి 101 పద్ధతిలో జీతాలు మంజూరు చేయాలని, అన్ని క్యాడర్‌ల ఉద్యోగులకు 317 అమలు చేసి పదోన్నతులు కల్పించాలని, కొత్తగా అప్‌గ్రేడ్ అయిన హాస్పటల్స్‌కు ఉద్యోగుల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన కోరారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఐపిఎం, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పటల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్‌ల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఖమురుద్దీన్, సరోజ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి : సింగారపు రమేశ్

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ అన్నారు. గురువారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధరయంలో ప్రతి అవామాస్య సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమం సహదాతలు సికింద్రాబాద్ లోకసభ సభ్యుడు జి.కిషన్‌రెడ్డి, ప్రొద్దుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రమేశ్ ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానించిన బిజెపి నేతలు



చేవేళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నార్సింగి మున్సిపల్ బిజెపి నాయకుల దృశ్యం

**నార్సింగి, జూన్ 6 ప్రభాతవార్త :**

చేవెళ్ల ఎంపిగా భారీ మెజారిటీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని నార్సింగి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్, సీనియర్ నేత నాగేష్ యాదవ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల ప్రజలు ప్రధాని నరేంద్రమోడీని మూడోమారు ప్రధానిగా చేయాలన్న కసితో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి భారీగా ఓట్లు వేశారని తెలిపారు. నిత్యం గ్రామాలలో, పట్టణాలలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, కేంద్రం నుంచి భారీ ఎత్తున నిధులు తీసుకు వచ్చి అభివృద్ది పనులు చేయిస్తానని ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హామీనిచ్చారని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమాభివృద్ధి పతకాలు చేవెళ్లలోని అర్హులందరికి అందేలా మావంతు కృషి చేస్తామని వివరించారు.

## సబర్మతినగర్‌లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటన



వివరాలు అడిగి తెలుసుకుంటున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

గాంధీనగర్ డివిజన్‌లోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుగుతున్న సబర్మతినగర్ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచిపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని సబర్మతినగర్ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ వద్ద వర్షపు నీరు నిలిచి ఉంటున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఇరిగేషన్ శాఖ ఏఈ శ్యామ్‌సుందర్, వాటర్‌బోర్డు మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌లతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించే చర్యలు ఉపక్రమించారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, బిజెపి నాయకులు రెహ్మత్ ఆలీ, ఆనంద్‌రావు, డేవిడ్, ప్రశాంత్, బస్తీ వాసులు లక్ష్మణ్, సత్తయ్య, లక్ష్మి, పుష్ప, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పాతబస్తి కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురవారం యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.రవిరాజ్‌తో పాటు పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. భవన్‌గిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్లు వచన్ కుమార్,శ్రీ కాంత్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశామని యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.రవిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని తెలియజేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కలిసినప్పటి చిత్రం

## న్యూ ఫ్రెండ్స్ కాలనీ 11 కెవి ఫీడర్‌ను ప్రారంభించిన ఎస్ఈ ఖాజా అబ్దుల్ రెహ్మాన్



సౌత్ జోన్ ఎస్ఈ ఖాజా అబ్దుల్ రెహ్మాన్ న్యూఫ్రెండ్స్ కాలనీ 11 కెవి విద్యుత్ ఫీడర్‌ను ప్రారంభిస్తున్న చిత్రం

**చార్మినార్,జూన్ 6 ప్రభాతవార్త :** పాతబస్తీ అత్తాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ ముప్పై ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన న్యూఫ్రెండ్స్ కాలనీ 11 కెవి ఫీడర్‌ను టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సౌత్ జోన్ ఎస్ఈ ఖాజా అబ్దుల్ రెహ్మాన్ గురువారం చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్,మీరాలం ఎడిఇ వెంకటేష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యుత్ వినియోగం బాగా పెరిగినప్పటికి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. అత్తాపూర్,హైదర్‌గూడ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ లోడ్ ఎక్కువగా ఉన్నందున లోడ్‌ను తగ్గించటానికి న్యూ ఫ్రెండ్స్ కాలనీ 11 కెవి ఫీడర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు. మీరాలం ఎడిఇ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎనిమిది ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనులు త్వరలో పూర్తి కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎడిఇ లింగయనయ గౌడ్,చార్మినార్ సిబిడి మహ్మద్ అఫ్జల్,మీరాలం ఎడిఇ వెంకటేష్ గౌడ్,సిబిడి ఎఇ మహ్మద్ అక్బర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, జూన్ 6, ప్రభాతవార్త :** 33/11 కేవీ బౌరంపేట్ సబ్ స్టేషన్ 11కేవీ కోకాకోలా ఫీడర్, 11కేవీ కేవీఆర్ ఫీడర్, 11కేవీ బౌరంపేట్ కేబుల్ ఫీడర్‌లలో నేడు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు బౌ రంపేట్ గ్రామం, కేవీఆర్ కాలనీ, సింహపూరి కాలనీ, ఎస్‌బిఐ కాలనీ, నేచర్ బౌంటీ, గోకుల్ బృందావనం, కె.ఎల్. యూనివర్సిటీ, శంభీపూర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఏ బి.సాయి కిరణ్ తెలిపారు.


**IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT: HYDERABAD.**
**T.S.A. No 658 OF 2017**

**BETWEEN:**
M/s MGR Enterprises, Rep. by its Managing Partner Sri. M. Praveen Reddy ...Applicant
**And**
Union Bank of India & Others, Rep. by its Authorized Officer. ...Respondents
**To: Respondents No. 2**
M/s Sri Kalki Spiritual Welfare Trust, Rep. by its Managing Trustee, B. Kavitha, D/o Sri B. Krishnudu, Office at H. No. 3-6-291, II Floor, Sadhana Building, Hyderabad – 500 029.

It is informed to you, that my client above named applicant filed the above TSA No. 658 of 2017 before the Hon'ble Debt's Recovery Tribunal – II, Hyderabad against you and the same was posted on 18.06.2024 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 18.06.2024 the matter will be decided on merits.

Hence this Notice
(By order of the Hon'ble Debts Recovery Tribunal – II, HYDERABAD)
**D.RAGHAVULU,** ADVOCATE
# H.No. 2-19-55/1, Plot No. 107, Road No. 1, Street No. 8, Kalyanapuri, Uppal, HYD-13.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE AT : MALKAJGIRI**
**O.S.No. 440 OF 2024**

Between:
**1) Smt. K. SUNANDAMMA,** W/o. Late. PONNURU SOMAIAH, Aged about 73 years, Oct. House Hold, H.No. 10-86, PVN COLONY, MIRZALGUDA, MEDCHAL-MALKAJGIRI DISTRICT, 500 047.
**2) Sri. PONNURU JYOTHI PRIYA SRINIVAS,** S/o. Late. PONNURU SOMAIAH, Aged about 61 years. Occ: Private Employee, FLAT NO.101. SAI KRISHNA APARTMENTS, ONE CENTRE, GOLLAPUDI, KRISHNA DIST., AP, 521 225.
**3) Sri. PONNURU GOPAL,** S/o.Lste. PONNURU SOMAIAH, Aged about 60 years. Occ: Private Employee, H.No. 27-16/22/52/1, West Sai Krishna Nagar Colony, Near Ramakrishna Puram, Neredmet-500 056.
**4) Sri. P. DURGA PRASAD** (DIED), S/o. Late. PONNURU SOMAIAH,
**5) Smt. P.PUSHPASREE,** W/o. K. RAMULU, D/o. Late PONNURU SOMAIAH, Aged about 54 years, Occ: House wife, H.No.8-7-55/P.S.11/10 S/P Shirdi Sai Nagar Colony, Plot No.10. Road No.3. Hasthinapuraram, R.R. Dist. 500 079
**6) Smt. P. BHANUSREE @ MEDURI BHANU SRI,** W/o. VIJAY KUMAR, D/o. Late. PONNURU SOMAIAH, Aged about 52 years, Occ: House wife, H.No. 36-3-14, Meesala Vari Street, Woodpeta, Vijayawada, AP. 520 010.
**7) Sri. P. JAYARAO,** S/o. Late. PONNURU SOMAIAH, Aged about 51 years. Occ: Private Employee, PT-1 PART A, Sai Sanjeeva Nagar Colony, Phase-2, Nagaram. Medchal-Malkajgiri Dist. 500 083.
**8) Smt. P. JAYASHREE,** W/o.PATHURU RAJESH. D/o. Late.PONNURU SOMAIAH, Aged about 48 years. Occ: House wife, H.No.32-65/1-1, Plot No.24-25, Flat No.112. Venkateswara Lake Front, Near RR Puram Raithu Bazar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri. 500 056.
**9) Sri. P. PREM KUMAR,** S/o. Late. PONNURU SOMAIAH, Aged about 47 year., Occ-Private Employee, H.No. 10-86, Preen Vijay Nagar Colony, Near Venkateswara Apartments, New Mirjalguda, Malkajgiri Mandal, Medchal-Malkajgiri-500 047.
**10) Smt. CH RAJINI KUMARI,** W/o. Late P. DURGA PRASAD, Aged about 56 years, Occ: House wife
**11) Smt. P. JAVALI,** D/o. Late P.DURGA PRASAD, Aged about 27 years, Occ: Private Employee
**12) Smt. P. POOJITHA,** D/o. Late P. DURGA PRASAD, Aged about 23 years, Occ: Private Employee, Number 9, 10 & 11 are residing at, Flat No.106, Block-D, Gandhi Estates, Nalagandla, Near Rail Vihar, Serlingampally, Lingampally, R.R. Dist. 500 019.
**...PLAINTIFFS No.1 to 12**
AND
**1. The Tahsildar,** Malkajgiri Mandal, Medchal Malkajgiri District.
**2. The All Concerned ...DEFENDANTS**
Sir / Madam,
Please take notice that the above Plaintiffs has filed the above OS for declaration of LEGAL HEIR against the defendants and the same stand posted on **12-06-2024 (WEDNESDAY)** for appearance, if any one have any kind of objection or claims against the Plaintiffs kindly make it convenient present before the Hon'ble Court at **10.30 am** personally or through Advocate, if you fail/s to appear the matter will be decided Exparty.
//By the Order of the Hon'ble Court//
**Sd/- Smt. R. RANJEETHA**
**Advocate**
**Cell No.9396579936**
O/o.29-391/250, Vajpayee Nagar, Neredmet, Malkajgiri, M.M.Dist.-56

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ERRAGADDA, AT HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: 121 OF 2024**

**BETWEEN:**
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, (formerly known as Margadarsi Chit Fund Limited), MEHDIPATNAM BRANCH, represented by its Foreman/ Branch Manager.
**... DISPUTANT**
**AND**
MR.BODI SRINIVAS & OTHERS
**...OPPONENTS**
TO,
OPP NO:1:-MR.BODI SRINIVAS, S/O B.MALLESH, DOB:23.11.1974, W/AS: ASSISTANT (P&A), EMP CODE:1758, O/O.MANAGER, HM W S& SB, KUKATPALLY, HYDERABAD-500072. R/O H.NO:8-3-234/324, LAXMI NARSIMHA NAGAR, 2ND FLOOR, YOUSUFGUDA, HYDERABAD-500045.
OPP NO.4:- MR.BODI RAJESH YADAV, S/O B.MALLESH, DOB:20.06.1974, OCC:PROPERTY HOLDER, R/O.H.NO: 8-3-234/324, LAXMI NARSIMHA NAGAR, 2ND FLOOR, YOUSUFGUDA, HYDERABAD-500045.
OPP NO.5:-MRS.BODI SARITHA W/O B.RAJESH YADAV, DOB:01.01.1982, OCC:PROPRIETOR, M/S. SRI SAI RAM TENT HOUSE, GROUND FLOOR, # 8-3-234/324, LAXMI NARSIMHA NAGAR, YOUSUFGUDA, HYDERABAD-500045.
OPP NO.6:- MR.BODI MALLESH W/O B.BALAIAH, DOB:01.01.1953, OCC: PROPERTY HOLDER, R/O.H.NO:8-3-234/324, 1ST FLOOR, LAXMI NARSIMHA NAGAR, YOUSUF GUDA, HYDERABAD-500045.

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.2,48,508/-(Two Lakhs Forty Eight Thousand Five Hundred and Eight Rupees only) and the same is posted to 25-06-2024 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator Erragadda, at Hyderabad (South) at 03.00 P.M. If you fail to attend the office of Deputy Registrar of chits /Arbitrator on that day the matter will be heard and decided exparte.
**//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
**Sd/-FOREMAN /BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, **RAGAVANE** S/o. RAMASAMY, R/o. H.No.1-7-167, Kamalanagar, ECIL, Kapra, Hyd, T.S. Changed My Name as **RAGAVANE RAMASAMY.**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**IN THE COURT OF THE HON'BLE Vth ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT : AT L.B NAGAR**
**OS.NO. 1139 OF 2022**

**Between:**
M/s. Signature One developers, Having its registered Office at 8-2-334/30, Road No.3, Banjara hills, Hyderabad- 500034, Represented by its Managing Director, Smt. Pratima Reddy W/o. M.Mohan Reddy
**...Plaintiff**
**AND**
1. Tekula Krupakar Reddy, S/o. Late Venkat Reddy, Aged 63 years, Occ: Business.
2. Tekula Sneha Reddy, D/o. Tekula Krupakar Reddy, Aged about 31 years, Occ: Pvt Employee.
3. Tekula Shilpa Reddy, D/o. Tekula Krupakar Reddy, Aged about 31 years, Occ: Pvt Employee.
4. Buddaw Jagadeepak Reddy, S/o. Late Raja Reddy, Aged 72 years, Occ: Business.
[Defendant No. 1 to 4 are R/o. Plot No.43, Road No.72, Jubilee Hills, Hyderabad-500033]
**...Defendants**

Please take notice that the above-named Plaintiff had filed the above suit vide O.S No. 1139 of 2022 along with I.A No. 329 of 2022 and I.A No. 330 of 2022 against you the Defendants/ Respondents for Specific Performance of a Development agreement cum General power of attorney in favor of the Plaintiff as per the terms and conditions of Memorandum of understanding dated: 25.09.2021 and the Hon'ble court has adjourned the above matter to 21/06/2024 for your appearance. Please be present before the above-named court on 21/06/2024 at 10:30 AM either in person or through your advocate, failing which the matter shall be decided in your absence and based upon merits.
**(BY ORDER OF COURT)**
**M.MURTHY MAAN**
**ADVOCATE**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL: AT : TRIVENI COMPLEX : ABIDS : HYDERABAD**
**S.A.No. 529 OF 2023**

BETWEEN :
**Vinodini Natarajan & others**
**...Appellants/III Parties**
AND
**M/s. Dhanalakshmi Bank Ltd and others ...Defendants**
To,
**3. Yarram Rajashekhar Reddy,** S/o. Sri. Rami Reddy Yerram, Aged about: 48 yrs, Occ: Business, R/o. Plot No.115P, Ayyappa Society, Near CGR International School, Madhapur, Rangareddy District - 81.

Take notice that the above mentioned S.A. in posted on **22.07.2024,** issued on 31.05.2024, for your appearance. Hence, you are required to appear either in person or through your counsel, failing which the matter might be decided in your absence.
**Counsel for Petitioner**
**M/S. Sharad Sanghi & Associates Advocates,**
**Email: sanghisharad@gmail.com**
Hyderabad, Dt.06.06.2024

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

క్ర.సం.1, నిట్ నం: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన నిట్ నం: 01/SE(KZ)/GHMC/TA/2024-25, తేది: 06.06.2024, పనుల సంఖ్య: CC-2, SW-2 మొత్తం సొమ్ము (రూ.లక్షలలో): 259.00 మొత్తం 4 పనులు, 259.00. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు: బిడ్ దాఖలు ప్రారంభ తేది: 10.06.204న మ.03.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది: 18.06.2024న మ.03.00 గం. అధికారి చిరునామా, సెల్ నం: SE (KZ), GHMC ఫోన్ నం: 8790522144, తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. కమిషనర్.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, (KZ), GHMC
**DIPR.No.176-PP/CL/Advt/1/2024-25, తేది: 06.06.2024**

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

**నిట్ నం. 04/GHMC/MPT/EE/2024-25**
పనిపేరు : సివిల్ పనులు. అంచనా మొత్తం/ECV : రూ.43.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ చివరి తేదీలు, సమయం: 06.06.2024 ఉ.11.00గం. 10.06.2024 ఉ.11.15గం. అధికారి పేరు, చిరునామా: శ్రీ పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC మూసాపేట సర్కిల్-23, సెల్: 9989930362. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట డివిజన్-23.
**DIPR.No.192-PP/CL/Advt/1/2024-25 తేదీ: 06.06.2024**

# ఉప్పల్ భగాయత్‌లో అక్రమంగా వెలుస్తున్న భారీ షెడ్లు..!

# పట్టించుకోని అధికారులు : ప్రభుత్వ ఆదాయానికి గండి



ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేకుండా వెలిసిన అక్రమంగా నిర్మించిన షెడ్డు



ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో అనుమతికి విరుద్ధంగా చేపట్టిన పంక్షన్‌హాల్

**ఉప్పల్, జూన్ 6 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసి నిర్మించిన భగాయత్ లేఅవుట్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. భగాయత్‌లో సుమారు 870 ఎకరాల స్థలంలో రైతుల నుంచి భూములు సేకరించి మాడల్ లేఅవుట్ అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎకరాభూమి ఉన్న రైతుకు వెయ్యి గజాల చొప్పున అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగించారు. అయితే అన్ని రకాల అనుమతి పత్రాలతో భగాయత్‌లో ఒక వైపు నివాస గృహాల కోసం, శిల్పారామం వైపు కమర్షియల్ నిర్మాణాలు చేసేందుకు అనుమతులు ఇచ్చారు. అయితే ప్లాట్లు పొందిన యజమానులు అనుమతికి విరుద్ధంగా హెచ్ఎండిఏ లేఅవుట్‌లో భారీ షెడ్లు నిర్మిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఉప్పల్ భగాయత్‌లో నివాస గృహాల కోసం కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణాలు మాత్రమే చేయాల్సి ఉంది. దీనిని తుంగలో తొక్కి నాగోల్ మూసీ నాలా నుంచి నల్ల చెరువు వరకు అనేకప్రాంతాల్లో కంపెనీ షోరూమ్‌లు, పంక్షన్‌హాల్స్, బండల దుకాణాలు, హోటల్స్ నిర్మించారు. వీటికి ఎక్కడా అనుమతులు తీసుకోకుండా కనీసం ఆస్తిపన్ను సైతం చెల్లించకుండా వ్యాపారాలు ఏర్పాటు చేయడం గమన్హారం. కొందరు బడా నేతల అండతోనే వీటిని నిర్మించి జిహెచ్ఎంసి ఆదాయానికి గండి పెడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలు పట్టని హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి :** ఉప్పల్ భగాయత్‌లో అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండిఏ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు అరికట్టే బాధ్యత తమది కాదంటే తమది కాదని ఒకరిపై ఒకరు వేసి తప్పించుకుంటున్నారు. భగాయత్ కాలనీలో కొందరు రాత్రికి రాత్రే షెడ్లు వేస్తున్న సంగతి తెలిసినా అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. గతంలో హెచ్ఎండిఏ అధికారులు కొన్ని అనుమతి లేని షెడ్లు కూల్చివేసినా తిరిగి వాటిని నిర్మించడం గమన్హారం. గ్రేటర్ కమిషనర్ ఒక వైపు ప్రభుత్వ ఆదాయానికి గండి పెట్టే వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తుండగా ఉప్పల్ సర్కిల్‌లో వీటిని పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.

**నోటీసులతో సరిపెడుతున్న అధికారులు :** ఉప్పల్ భగాయత్‌లో అక్రమ నిర్మాణాలగురించి అధికారులు నోటీసులతోనే సరిపెడుతున్నారు. అనుమతుల కోసం ముందుగా కొంత పీజు చెల్లించి దరఖాస్తు చేసుకుంటారు. అధికారులు అనుమతి ఇవ్వకముందే అక్కడ భారీషెడ్లు నిర్మించి చేతుల దులుపుకుంటున్నారు. కొందరికి తూతూమంత్రంగా కొందరికి నోటీసులు ఇచ్చి అధికారులు మమ అనిస్తున్నారు. గ్రేటర్ కమిషనర్‌నుంచి కిందిస్థాయి అధికారి వరకు దీనిపై పిర్యాదులు వస్తున్నా పట్టించుకోకపోవడంపై ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు స్పందించి దీనిపై తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : చెకొలేకార్



సిఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న చెకొలేకార్ శ్రీనివాస్ తదితరులు

**మలక్‌పేట, జూన్ 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 8 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడంపట్ల చెకొలేకార్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 8 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడం సిఎం రేవంత్‌రెడ్డి పటిమకు నిదర్శనమని కొనయాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెకొలేకార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి లబ్దిదారుల వివరాలను కులాల వారీగా శ్వేత పత్రం విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఫౌండేషన్ డైరెక్టర్ మామిడి నారాయణ

**సైదాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎస్సీలోని మాల, మాదిగ, ఇతర ఉప కులాలకు ప్రభుత్వంనుంచి అందిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం కులాలవారీగా శ్వేత పత్రం విడుదల చేయాలని సెంటర్ ఫర్ బెటర్ ఇండియా రిసెర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ మామిడి నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఎస్‌సి కులాల సంక్షేమ పథకాల వాటాలు.. వాస్తవాలు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి నారాయణ మాట్లాడుతూ ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం సమాజంలో అనేక కులాల మధ్య వైరం సృష్టించి, పూరించలేని అగాధాన్ని సృష్టించిందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనం విషయంలో ఎస్‌సి ఉప కులాల మధ్య అనేక అపోహలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కులాల మధ్య అపోహలు సమాజ ప్రగతికి ఆటంకం కలిగిస్తాయన్నారు. అపోహలు నివృత్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్‌సిలలోని అన్ని ఉప కులాలు ప్రభుత్వం నుంచి పొందిన పొందిన సంక్షేమ పథకాలు, ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు, దళిత బంధు, మూడెకరాల భూమి పంపిణీ, అంబేద్కర్ ఓవర్సీస్ స్కీం తదితర పథకాలు పొందిన లబ్దిదారుల వివరాలను కులాల వారీగా శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రధాని మోడి కూడా ఎస్‌సి రిజర్వేషన్లను వర్గీకరిస్తామని గత ఏడాది నవంబర్ 7న చెప్పడం జరిగిందని వర్గీకరణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ మంచాల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రొఫెసర్ పట్టా వెంకటేశ్వర్లు, మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్, మాల విద్యావంతుల వేదిక అధ్యక్షులు డాక్టర్ నిమ్మ బాబురావు, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాహుల్, సమతా సైనిక్ దళ్ నాయకులు దుబ్బాక నవీన్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు పులి నవీన్‌తో పాటు 11 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హర్షద్గుణములను జయించినప్పుడే మానవ జన్మ సార్థకం : తత్వ మసి సేవా సమాజం



తత్వ మసి సేవా సమాజ మాస సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం..

**కుషాయిగూడ, జూన్ 6 ప్రభాతవార్త :** కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరమును, హరిషడ్గుణాలను జయించినప్పుడే మానవ జన్మకు సంపూర్ణ సార్థకత సిద్ధిస్తుందని తత్వమసి సేవా సమాజం అధ్యక్షులు గుండ్లపల్లి గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు మామిడి పాపిరెడ్డి, మాదిరెడ్డి భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి ధర్మేందర్‌రెడ్డి, కోశాధికారి పూలు సంతోష్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాస సమావేశంలో గౌరీశంకర్, కమిటీ బృందం మాట్లాడుతూ సమాజంలో అహింసను రూపుమాపడానికి మానవ జన్మ రహస్యాన్ని చాటి చెప్పడానికి ఏర్పాటు చేయబడిన ఈ సేవా సమాజం ద్వారా ప్రతి మానవునీ సంపూర్ణమైన మానవ జన్మ రహస్యాన్ని వివరించడానికి తోడ్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి అమావాస్యకు అయ్యప్ప స్వాములందరూ చేసే 18 పడుల మహాపడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కొత్త గోపాల్‌రెడ్డి, రామిడి మల్లారెడ్డి, వల్లాల శైలేందర్ గురుస్వామి, పూజా వెంకటేష్, ఉత్కూర్ నరసింహ, గణపురం వెంకట్‌రెడ్డి గురుస్వామి, స్వాములు పాల్గొన్నారు.

## శివశంకర మహామ్మాయి ఆలయంలో పూజలు



ఆలయంలో కొలువుదీరిన మహామ్మాయి అమ్మవారు దృశ్యం.

**ఉప్పల్, జూన్ 6 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని శివశంకర మహామ్మాయి ఆలయంలో వైశాఖ మాస అమావాస్య సందర్భంగా శ్రీమహామ్మాయిదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి సభ్యులు ఉప్పోజి బల్వంతచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు బిక్షపతి, రాజుగోపాలచారి, పల్లెర గోపి, చోల్లేటి బ్రహ్మాచారి, శ్రీనివాస్, శ్రీధర్, విశ్వబ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, గౌతమ్, ఎస్.హనుమంతరెడ్డి, పి.రమేష్, బాలరాజు, సురేష్, నరసింహాచారి, మహేష్‌చారి, ప్రకాష్,ఏసూరి యాదగిరి, బట్కిరి వెంకటేష్, బజారు వేణుగౌడ్, లనిల్‌రెడ్డి, రాంప్రకాష్, తురాయి దాసు, రమేష్‌చారి, గుమిడెల్లి కిష్ణ, సంతోస్, సాయి నర్సింగ్‌రావు, మల్లేష్, పాపయ్యగౌడ్, శివకుమార్, ముదిగొండ రవి, అంజిరెడ్డి, కృష్ణచారి, శ్రీనివాస్‌రావు, బాలరాజు, కృష్ణ మోహన్‌రెడ్డి, రమేష్, పవన్‌కుమార్, వెంకటేష్, భవానీ, శంకర్, సాయిరాం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా జిల్లా అధికార ప్రతినిధిగా రవికిరణ్



రవికిరణ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న రంగారెడ్డి

**హయత్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధిగా హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన పానుగుపాటి రవికిరణ్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆయనకు గురువారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషిచేయడంతో పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ ప్రజలను చైతన్యపరిచి భాజపాకు మద్దతు పలికేలా చూడాలన్నారు. రవికిరణ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భాజపా ప్రభుత్వ ఏర్పాటుకోసం జిల్లాలో పార్టీని బలపరిచేందుకు కృషి చేస్తానన్నారు.

## ఈటెలకు శుభాకాంక్షలు తెలిపిన గంగాధర్



ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుతున్న గంగాధర్ గౌడ్

**సైదాబాద్,జూన్ 6 ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిచిన ఈటెల రాజేందర్‌కు రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కాకి గంగాధర్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు బిజెపిని 8 స్థానాల్లో గెలిపించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నరేంద్రమోడి నేతృత్వంలో మూడవ సారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు.

## ఎంపి అసదుద్దీన్ ఒవైసీని సన్మానించిన జలమండలి కాంట్రాక్ట్ అసోసియేషన్



ఎంపి అసదుద్దీన్ ఒవైసీని సన్మానిస్తున్న పోల్కం శ్రీనివాస్

**మలక్‌పేట, జూన్ 6 ప్రభాతవార్త :** హైదరాబాద్ లోక్‌సభ స్థానంనుండి ఎంపిగా విజయం సాధించిన అసదుద్దీన్ ఒవైసీని తెలంగాణ జలమండలి కాంట్రాక్టు అసోసియేషన్ జెఎసి మీడియా ఇంఛార్జి పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కాంట్రాక్టర్లు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లాలని ఎంపి అసదుద్దీన్ ఒవైసీని కోరడం జరిగిందని వివరించారు. అదేవిధంగా బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ కాంట్రాక్టర్లను గుర్తించాలని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా యధావిధిగా కాంట్రాక్టర్లకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పోల్కం వినయ్‌రాజ్, సిఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుతో బిజెపిలో కొత్త ఉత్సాహం : లక్ష్మారెడ్డి, శంకర్



కొండాకు పుష్పగుచ్ఛానిస్తున్న కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్‌లు

**సరూర్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపిలో కొత్త ఉత్సాహం నింపిందని ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్‌లు స్పష్టం చేశారు. కొండా విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం వారు గుర్రంగూడకు చెందిన పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి విశ్వేశ్వర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలనిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి జరిగిన ఎంపి ఎన్నికల్లో మొదటి సారిగా బిజెపి జెండా ఎగరడం పార్టీ క్యాడర్‌లో సంతోషాన్ని నింపిందని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి ఎంపి లేని లోటు నేటితో తీరి ందని వారు పేర్కొన్నా రు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో బిజెపికి ఆధిక్యం వచ్చిందని వారు వెల్లడించా రు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జక్కిడి మధుసూదన్‌రెడ్డి, జక్కిడి సురేందర్‌రెడ్డి, చిలుకూరి లక్ష్మారెడ్డి, రావుల పోచయ్య, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కొండా హేమంత్‌రెడ్డి, దడిగె సత్యనారాయణ, బి.జనార్థన్‌రెడ్డి, లింగారెడ్డి, దడిగె రమేష్, గొరిగె వెంకటేష్, చిప్ప కిశోర్, రావుల శివ, గొరిగె నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ళలో బిజెపి గెలుపు చారిత్రాత్మకం: శంకర్‌రెడ్డి**

చేవెళ్ళలో బిజెపివిజయం చారిత్రాత్మకమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. ఎంపిగా తిరుగులేని విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గురువారం ఆయన మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లకు చెందిన పలువురు నాయకులతో కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పస్నూరి బిక్షపతిచారి, నాయకులు చీలంపల్లి రాజశేఖర్, జె.శ్రీశైలం, రామిడి మహేందర్‌రెడ్డి, గోపి, సురేష్, మనోజ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌తో ఎమ్మెల్యేలు బేటి



కెసిఆర్‌తో బేటి అయిన ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, సుధీర్‌రెడ్డి,మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

**ఉప్పల్, జూన్ 6 ప్రభాతవార్త :** మాజీ సిఎం కెసిఆర్‌ను గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు బేటి అయ్యారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై మాజీ సిఎం కెసిఆర్ ఎమ్మెల్యేలతో చర్చించినట్లు సమాచారం. మల్కాజిగిరిలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, పార్టీ కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ తిరిగి విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎంపిఆర్



లబ్దిదారుడికి ఎల్ఒసి అందజేస్తున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, జూన్ 6 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరం లాంటిదని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ గణేష్‌నగర్‌కు చెందిన జె.రాజ్యలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండడంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం సిఎం సహాయనిధి కింద రూ.2.50లక్షల ఎల్ఒసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం తగు చేయూత అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎస్.శేఖర్‌రెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, ప్రేమ్‌గౌడ్, ప్రణయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపితోనే ప్రత్యామ్నాయం



ఎంపి డి.కె. అరుణను సన్మానిస్తున్న దినేష్, నరేందర్‌రెడ్డి

**మలక్‌పేట, జూన్ 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపితోనే ప్రత్యామ్నాయాన్ని మూసారాంబాగ్ డివిజన్ బిజెపిఅధ్యక్షుడు కొప్పుల దినేష్, భాగ్యనగర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మూసారాంబాగ్‌నుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి తరలివెళ్లి ఎంపిగా విజయం సాధించిన డి.కె. అరుణకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఘన విజయం సాధించిందని, నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైనందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బిజెపి వెంటే ఉన్నారని, భవిష్యత్తు బిజెపిదేనని పేర్కొన్నారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అన్నారు.



ఎంపిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్, నాయకులు నాయిని చెన్నారెడ్డి, నర్సింహారెడ్డి, మహమ్మద్ గౌస్‌పాషాలు పెద్ద అంబర్‌పేట్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం. (ప్రభాతవార్త, తుర్కయంజాల్)

## తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియే: అందెల శ్రీరాములు యాదవ్



డికె అరుణకు పుష్పగుచ్ఛానిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియేనని అందుకు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. ఎంపి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుండి విజయం సాధించిన డికె అరుణ, మల్కాజిగిరి నుండి గెలుపొందిన ఈటెల రాజేందర్‌లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన అందెల వారిని శాలువాలు,పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎనిమిది ఎంపి స్థానాలను బిజెపి చేజిక్కించుకోవడం భవిష్యత్తులో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందనడానికి సూచిక అని అన్నారు. రాష్ట్రంలో రానున్న రోజులు ఇక బిజెపివేనని అందెల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, నాయకులు పున్న బిక్షపతి, జంగారెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి : పవన్



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** వర్షాకాలంలో కాలనీవాసులో అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకుడి పవన్ కుమార్ పేర్కొన్నారు. బాలాజీనగర్ కాలనీ రోడ్‌నెంబర్ 4,5లో కార్పొరేటర్ గురువారం పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో పాత డ్రైనేజీ పైప్‌లైన్లవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. చిన్నపాటి వర్షానికి నీరు అపార్ట్మెంట్లోని సెల్లార్ లోకి చేరుతున్నాయన్నారు. సెల్లార్‌లో ఉన్న మురుగునీటిని గల్పర్ ద్వారా తొలగింప చేశామన్నారు. అదేవిధంగా కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యాదయ్య, సూర్య పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

**హైదరాబాద్, జూన్ 6 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాగోల్ డివిజన్ బండ్లగూడలోని శివాలయం దేవస్థానం వద్ద జీవనది ఫౌండేషన్, లైన్స్ క్లబ్ సహకారంతో దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందన్నారు. ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ప్లాస్టిక్ నివారించి జూటు, బట్ట బ్యాగులు వాడి పర్యావరణ పరిరక్షించాలని కోరుతూ అవగాహన సదస్సు నిర్వహించారు.

## శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

**సైదాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** అమావాస్య సందర్భంగా శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్నప్రసాద వితరణ ట్రస్టు అధ్యక్షుడు భగవాన్ ఆధ్వర్యంలో చంపాపేటలోని నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ దేవాలయం ఎదురుగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 నెలలుగా ప్రతి అమావాస్య నాడు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానం చేయడంవల్ల ఎంతో పుణ్య ఫలం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్, రాదే కుమార్, సుశీల్ కుమార్, సంతోష్, ప్రవీణ్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది: ఉప్పల

**ఎల్.బి.నగర్, జూన్ 6 ప్రభాతవార్త:** అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం అమావాస్య సందర్భంగా ఓం శ్రీ మాత్రే నమః మహిళ సంఘం ఆధ్వర్యంలో చైతన్యపురిలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి మంజుల, రాజు, ఇందిరా, నిర్మల, స్వాతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు కార్పొరేటర్ శ్రీవాణి అభినందన

**ఉప్పల్, జూన్ 6 ప్రభాతవార్త :** మల్కాజిగిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించడం పట్ల పలువురు బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మల్కాజిగిరి ఎంపిగా ఎన్నికైన ఈటల రాజేందర్‌ను రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరిలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బిజెపి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఈటల రాజేందర్ గెలుపు కోసం పార్టీ నేతలు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బుర్ర రాజేశ్వర్, ఎం.జగదీశ్వర్, రేవు నరసింహా, సంకూరి కుమారస్వామి, నారాయణదాసు, దయానందరెడ్డి, వి.తిరుపతయ్య, డి.కామేష్, శైలేందర్, దేవా, నిరంజన్‌గౌడ్, సంతోష్‌గుప్త, పడిగం నగేష్, తుమ్మల రవి, తాళ్ల మంగ, భాగ్యలక్ష్మి, అరుణ, వీణ, సుధ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సమస్యను పరిష్కరించాలి: ఆకుల



కాలనీవాసులతో మాట్లాడుతున్న శ్రీవాణి అంజన్ కుమార్

**హైదరాబాద్, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రతిరోజు చెత్తను తొలగించకపోవడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ ఇతర కాలనీలలో జిహెచ్ఎంసి పారిశుద్ధ విభాగంతో కలిసి కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో చెత్తను తీసుకుపోవడం లేదని దీంతో దుర్గంధం ఏర్పడుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది ప్రతిరోజూ కాలనీలోని చెత్తను తొలగించాలని సూచించారు. నివాసాలవద్ద ఉన్న చెత్తను కూడా రోజు విడిచి రోజు తీసుకువెళ్లాలన్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో చెత్త వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పారిశుద్ధ విభాగం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం డిఈ నీలిమ, వర్క్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య, సిబ్బంది శ్రీనివాస్, సత్య పాల్గొన్నారు.